# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :60 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 25-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## తెలంగాణ రికార్డు స్థాయిలో బీర్ల అమ్మకాలు

హైదరాబాద్,తెలంగాణ లో ఎండలు ఏ రేంజ్ లో దంచికొడుతున్నాయో తెలియంది కాదు..ఉదయం 8 గంటలకే భానుడు భగభగమంటున్నాడు. ఎండవేడికి తట్టుకోలేక ప్రజలు ఇంటికే పరిమితం అవుతున్నారు. ఎన్ని పనులు ఉన్నా సాయంత్రం చల్లబడిన తర్వాత చూసుకుంటున్నారు తప్ప బయటకు వెళ్లడం లేదు. కొంతమంది బయటకు వెళ్లనేది పనులు జరగవని వెళ్తున్నారు. ఇక ఈ ఎండ తాపాన్ని తగ్గించుకునేందుకు మందుబాబులు బీర్లను తెగతాగేస్తున్నారు.ఈ నెల 1 నుంచి మార్చి 18 వరకు దాదాపు 670 కోట్ల రూపాయల బీర్లను తాగినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ 18 రోజుల్లో 23,58,827 కేసులు బీర్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరం నుండి బీర్ల అమ్మకాలు 2.7 శాతం పెరిగి బీర్ల అమ్మకాల్లో ఆల్ టైం రికార్డు నెలకొల్పింది. ఏప్రిల్ నెలలోనే ఇలా తాగితే.. మే నెలలో ఇంకా ఎండలు ఇంకాస్త బాగా ఉంటాయి..అప్పుడు ఏ రేంజ్ అమ్మకాలు సాగుతాయో అంచనా వేయవచ్చు. కాగా ప్రస్తుతం ప్రభుత్వం కూడా రోజు రోజుకు పెరిగిపోతున్న బీర్ల అమ్మకాలకు తగ్గట్టుగా స్టాక్ అందుబాటులో ఉంచినట్లు తెలుస్తుంది.

## అధికారిక ఉత్తర్వులు ఉన్నప్పటికీ హనుమాన్ జయంతి రోజున మద్యం అమ్మకాలు...



హైదరాబాద్,నగరంలో నిన్న (మంగళవారం) హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వీర హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గౌలీగూడలోని రామ మందిరం నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు దాదాపు 13 కిలోమీటర్ల మేర శోభాయాత్ర అశేష భక్తజనసందోహం నడుమ ఉత్సాహంగా సాగింది. జై హనుమాన్, జై శ్రీరామ్ నామ స్మరణలతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అయితే హనుమాన్ జయంతి సందర్భంగా నిన్నటి రోజున మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని ప్రభుత్వం (Telangana Government) అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. నిబంధనలు విరుద్ధంగా మద్యం షాపులు తెరిస్తే కఠిన చర్యలు తప్పవని కూడా ప్రభుత్వం హెచ్చరికలు ఇచ్చింది.

నిబంధనలు తుంగలోతొక్కి...

అయితే ప్రభుత్వం ఉత్తర్వులను కొందరు పెడచెవిన పెట్టారు. మద్యం దుకాణాలు తెరవొద్దని అధికారిక ఆదేశాలు ఉన్నప్పటికీ పలువురు అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టారు. వీరిపై సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు కొరడా ఝుళిపించారు. హనుమాన్ జయంతి రోజున నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న సైబరాబాద్‌లోని 22 ప్రదేశాలలో ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. దాదాపు రూ. 2,01,093 విలువగల 448 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం అక్రమ అమ్మకాలకు సంబంధించి మొత్తం 22 మందరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

నమోదైన కేసులు ఎన్నంటే?...

ఎస్‌వోటీ మేడ్చల్ టీమ్ - 6 కేసులు
ఎస్‌వోటీ బాలానగర్ టీమ్ - 5 కేసులు
ఎస్‌వోటీ రాజేంద్రనగర్ టీమ్ - 5 కేసులు.
ఎస్‌వోటీ మాదాపూర్ టీమ్ - 4 కేసులు
ఎస్‌వోటీ శంషాబాద్ టీమ్ - 2 కేసులు

ఒకేనెలలో రెండు సార్లు...

కాగా.. ఇటీవల శ్రీరామ నవిమి రోజున కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని పోలీసులు ఆర్డర్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల 17 ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అంటే ఏప్రిల్ 18 ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులు మూతపడ్డాయి.అలాగే ఈనెల 21న మమావీర్ జయంతిని పురస్కరించుకుని నగర వ్యాప్తంగా మటన్, చికెన్ షాపు బంద్ అయ్యాయి. జైన మత ప్రచారకుడు మహావీర్ జయంతి సందర్భంగా మాంసం దుకాణా లు మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణపైకి తమిళిసైని ఎక్కుపెట్టిన బీజేపీ



హైదరాబాద్,400 లోక్ సభ స్థానాలు లక్ష్యంగా 'అబ్ కీ బార్ .. చార్ సౌ పార్' నినాదంతో పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీ ఈ సారి ఎన్నికలలో దక్షిణాది నుండి గణనీయమైన స్థానాలు సాధించాలని ఆశిస్తున్నది. ఈ నేపథ్యంలోనే మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ను తెలంగాణ ఎన్నికల ప్రచారంలో వాడుకోవాలని బీజేపీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బీజేపీ ఎన్నికల సంఘానికి సమర్పించిన పేర్లలో తమిళిసై పేరుండడంతో ఈ విషయం వెల్లడయింది. తమిళిసైతో పాటు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైతో పాటు సినీ నటులు ఖుష్బూ, రాధిక, ఎంపీ తేజస్వీ సూర్య, ఎమ్మెల్యే రాజాసింగ్, సీఎం యోగి ఆదిత్యానాథ్ తో పాటు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లు ఈ జాబితాలో ఉన్నారు.మొన్నటి వరకు తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళిసై బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలను పక్కన పెట్టడం, తిరస్కరించడం చేసింది. ఎమ్మెల్సీలుగా బీఆర్ఎస్ పంపిన కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ ల పేర్లను రాజకీయ నేతలంటూ తిరస్కరించి, కాంగ్రెస్ ప్రభుత్వం పంపిన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ ల పేర్లను ఆమోదించడం వివాదం రేపింది. ఈ విషయంలో బీఆర్ఎస్ కోర్టుకు వెళ్లగా తమిళిసై తీరును తప్పుపట్టి, కాంగ్రెస్ అభ్యర్థులను ఆమోదించడాన్ని తిరస్కరించింది.రాజ్ భవన్ ను రాజకీయ భవన్ గా, బీజేపీ పార్టీ ఆఫీసుగా మార్చిందని బీఆర్ఎస్ విమర్శించింది. ఇటీవల తమిళిసై మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించింది. గవర్నర్ పదవికి రాజీనామా చేసి ఇటీవల చెన్నై సౌత్ నుండి పోటీ చేసింది. అక్కడ మొదటి విడతలోనే పోలింగ్ ముగిసిన నేపథ్యంలో తెలంగాణలో బీఆర్ఎస్ మీద ఆమెను బీజేపీ ప్రయోగిస్తున్నట్లు తెలుస్తుంది.

## విపత్తులు తీవ్రంగా మారాయి..ఎంతో నష్టం వాటిల్లుంది..

న్యూఢిల్లీ,విపత్తులు తీవ్రంగా మారాయని, వాటి వల్ల ఎంతో నష్టం వాటిల్లుందని ప్రధాని మోదీ తెలిపారు. ఇంటర్నేషనల్ కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు.ప్రకృతి వైపరీత్యాలు తరచుగా సంభవించి మానవులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. విపత్తులను తట్టుకునే మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రకృతి, విపత్తులను సరిహద్దులు లేవని, ఎప్పుడు ఏ ప్రాంతంలో సంభవిస్తాయో ఊహించలేమని తెలిపారు. అనేక ఇండ్లు ధ్వంసమవడంతో పాటు వేలాది మంది నిరాశ్రయులవుతున్నారని చెప్పారు.కాబట్టి విపత్తులను తట్టుకునే సదుపాయాలపై ఇన్వెస్ట్‌మెంట్స్ చేయాలని సూచించారు. విపత్తు తర్వాత తక్షణ దృష్టి సహజంగానే ఉపశమనం, పునరావాసంపై ఉంటుందని, కానీ దీంతో పాటు మౌలిక సదుపాయాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. దేశాలు వ్యక్తిగతంగా దృఢంగా ఉన్నప్పుడు ప్రపంచం కూడా సమిష్టిగా మనుగడ సాధించగలుగుతుందని నొక్కి చెప్పారు. చిన్న ద్వీప దేశాలకు మద్దతివ్వాలని స్పష్టం చేశారు. ఐసీడీఆర్ఐ ప్రారంభించినప్పటి నుంచి భారత్ ఒకే వైఖరిని కలిగి ఉందని తెలిపారు.

తెలంగాణలో మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనకు సంబంధించి షెడ్యూల్ ఖరారైంది.



ఈనెల 30వ తేదీన, అలాగే మే నెల 3, 4 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని పర్యటించనున్నారు. ఈనెల 30వతేదీన ఆందోల్ లో మోడీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.అదే రోజు సాయంత్రం ఐటీ ఉద్యోగులతో మోడీ సమావేశం కానున్నారు. మే 3న వరంగల్ పార్లమెంట్ పరిధిలో మోడీ సభ జరగనుంది. భువనగిరి, నల్గొండ స్థానాలకు కలిపి మరో సభ నిర్వహించనున్నారు. మే 4వ తేదీన నారాయణపేట, వికారాబాద్ లో ప్రధాని మోడీ సభలు నిర్వహించనున్నారు.

## కర్మ బాగోలేక కాంగ్రెస్ లోకి వెళ్లాడు



'హైదరాబాద్,'కడియం శ్రీహరి తాను చచ్చి బీఆర్ఎస్ పార్టీని బతికించాడు. ఆయన ఖర్మ బాగోలేక కాంగ్రెస్ లోకి వెళ్లాడు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని స్వేచ్ఛ అధికారం పోయాక గుర్తుకు వచ్చిందా ?, బీఆర్ఎస్ మహా సముద్రం. పిడికెడు మంది పోతే అయ్యేదేం లేదు. ఫక్తు రాజకీయాలు చేస్తామని 2014కు ముందే చెప్పాం. పార్టీ నుండి వెళ్లిపోయిన వారు తిరిగి నాకు ఫోన్లు చేస్తున్నారు" అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. టీవీ9 ఛానల్ లో 'లైవ్ షో విత్ కేసీఆర్' కార్యక్రమం ద్వారా దాదాపు 3 గంటల పాటు ఆయన అనేక అంశాలను ప్రజలతో పంచుకున్నారు.ఓటుకు నోటు కేసు తప్ప తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన మీద మరే కక్ష లేదని, 2015లో ఓటుకు నోటు ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు రేవంత్ కుట్ర చేశారని, ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రూ.50 లక్షలు ఇవ్వజూపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బయట అనేకమంది చెబుతుంటే రేవంత్ రెడ్డి ఖండించడం లేదని, కాంగ్రెస్ పార్టీలోనే అనిశ్చితి ఉందని, కొంత మంది ఎమ్మెల్యేలు తమ నేతలను సంప్రదిస్తున్నారని, దాదాపు 20, 25 మంది ఎమ్మెల్యేలు బయటకు వచ్చేందుకు సిద్దంగా ఉన్నారని మరోసారి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బయటకు వస్తాం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దాం అని చెబుతున్నా తాము ఆ విషయం గురించి ఇంత వరకు చర్చించలేదని కేసీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని పలు మార్లు మీడియా సాక్షిగా వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి కేసీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.గత కొన్నాళ్లుగా ప్రతి వేదిక మీద రేవంత్ ఈ విషయంలో తీవ్రంగా స్పందిస్తున్నాడు. పండబెట్టి తొక్కుకుంటూ పార్లమెంటుకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించి ఢిల్లీకి పంపుతాం అని హెచ్చరికలు చేస్తున్నాడు. అంతర్గతంగా పార్టీలో ఉన్న సంక్షోభం కారణంగానే రేవంత్ ఈ తరహా దూషణలకు పాల్పడుతున్నాడని రాజకీయ వర్గాలు అనుమానిస్తున్నాయి.

## మంగళసూత్రం విలువ మోడీకి ఏం తెలుసు?

న్యూఢిల్లీ,ప్రధాని రాజస్థాన్ ఎన్నికల ప్రచార ర్యాలీలో మాట్లాడుతూ.. ' ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకే దేశ సంపదంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవాళ్లకు పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉన్నదా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలనూ వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా? అని ప్రధాని ఓటర్లను ప్రశ్నించారు.దీనికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మంగళసూత్రం విలువ తెలియకుండా ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం బెంగళూరులో ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ.. తన తండ్రి రాజీవ్‌గాంధీ హత్యోదంతాన్ని ప్రస్తావిస్తూ..దేశం కోసం తన తల్లి సోనియాగాంధీ మంగళసూత్రాన్ని త్యాగం చేశారు. యుద్ధ సమయంలో తన నానమ్మ ఇందిరాగాంధీ సొంత బంగారాన్ని దేశం కోసం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. దేశాన్ని 55 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఎప్పుడైనా ప్రజల బంగారాన్ని మంగళసూత్రాలను దోచుకున్నదా? అని ప్రశ్నించారు. ప్రధాని విలువలు మరిచి నాటకాలు ఆడుతున్నారని నిప్పులు చెరిగారు. ఏం మాట్లాడుతున్నారు? ప్రధానికి మంగళసూత్రం విలువ తెలిసి ఉంటే ఇలా అనైతికంగా మాట్లాడేవారా? దేశంలో అన్ని సంప్రదయాలకూ మహిళల సేవా స్ఫూర్తే పునాది. అవసరమైతే తాను పస్తు ఉంటుందే గాని కుటుంబంలో



ఎవరినీ ఆకలితో పడుకోనివ్వదు. ఇంట్లో అందరూ నిద్రపోయాక విశ్రమించేది గృహిణి. కుటుంబానికి కష్టం వస్తే నగలను ఆమె తాకట్టు పెడుతుంది. వాళ్ల త్యాగాల విలువ వీళ్లకేం తెలుసు? ప్రపంచానికి నాయకుడిగా ప్రకటించుకునే నేత విలువలు మరిచి నాటకాలాడుతున్నారు. దేశ చరిత్రలో ఎన్నికల ముందు ఇద్దరు సీఎంలను జైళ్లకు పంపిన ఘటనలను మనం చూడలేదు. వాస్తవాలు ప్రశ్నించిన వారికి ప్రస్తుతం ఇదే గతి పడుతున్నదని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల్ని బెదరగొట్టి ఓట్లు రాబట్టకునేలా మాట్లాడుతున్నందుకు మోడీ సిగ్గుపడాలన్నారు. నైతికత-నాటకీయత, అధికారం -నిజాయితీ, పరోపకారం-అహంకారం.. వీటిలో ఏం కావాలో తేల్చుకోవాలని ప్రజల్ని కోరారు.

## దేశంలో కాషాయ కెరటం ఉప్పొంగుతోంది..



న్యూఢిల్లీ,బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్‌గా పేరుగాంచిన ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ (కంగనా రనౌత్) లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఇటీవలే రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగన హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె తన నియోజకవర్గంతోపాటు ఇతర బీజేపీ అభ్యర్థుల జోరుగా ప్రచారం చేస్తోంది.తాజాగా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ (జోధ్‌పూర్) బీజేపీ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంది. సంప్రదాయ రాజస్థానీ తలపాగా ధరించి పార్టీ జెండా చేతపట్టి జోధ్‌పూర్‌లో మెగా రోడ్ షో (మెగా ర్యాలీ) నిర్వహించారు. ఈ ర్యాలీ 'భారత్ మాతాకీ జై..', 'జై శ్రీరామ్..' నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా కంగన మాట్లాడుతూ.. దేశంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసింది. 'ప్రజల్లో బీజేపీపై ప్రేమ, ఆప్యాయత కనిపిస్తున్నాయి. జోధ్‌పూర్ ప్రజలకు బీజేపీపై పూర్తి విశ్వాసం ఉంది. దేశంలో ఇప్పటికే కాషాయ కెరటం ఉప్పొంగుతోంది.. ఇకపైనా ఆ అలలు కొనసాగుతాయి' అని కంగన వ్యాఖ్యానించింది.మరోవైపు పాలి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ నేత పీపీ చౌదరికి మద్దతుగా కంగన ఎన్నికల ప్రచారంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో మండిపడింది. తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలు చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వారు నా వ్యక్తిత్వంపై దాడి చేశారు. కానీ నా సైన్యం ఆ ఆరోపణలను తిప్పికొట్టింది. ఎందుకంటే నాలోనూ రాజస్థాన్ డీఎన్ఏ ప్రవహిస్తోంది' అంటూ ధ్వజమెత్తింది. బీజేపీ ఎంపీగా పోటీ చేయనున్న సినీ నటి కంగనా రనౌత్ (కంగనా రనౌత్)పై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాతే (సుప్రియా శ్రీనేట్) సోషల్ మీడియా వేదికగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆమె చేసిన పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమైంది. కంగన కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అనేక చిత్రాలలో అనేక విభిన్న పాత్రలను పోషించినవి రనౌత్ ఉన్నాయి. రజ్జో చిత్రంలో వేశ్యగా చేశానని, తలైవా చిత్రంలో విప్లవ నేతగా చేసిన చిత్రం. మన కూతుళ్లను స్వేచ్ఛగా ఉండని, ప్రతి మహిళను గౌరవించాలని రనౌత్ ఉంచడం. అయితే కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనాతే ఓ వీడియో ద్వారా క్లారిఫికేషన్ ఇచ్చింది. తనకు తెలియకుండా తన అకౌంట్ నుంచి పోస్టు జరిగినట్లు ఆమె వివరించింది.

### రైతులను నమ్మించి మోసం చేశారు

కరీంనగర్,కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్దరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు ఉన్న ధాన్యమే కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.

## ప్రజా సేవకుడిగా వొస్తున్నా..ఆశీర్వదించాలి..



నంగునూరు, ప్రజా సేవకోసమే రాజకీయాల్లోకి వొస్తున్నా.. కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి సాక్షి గా ప్రమాణంగా చెబుతున్న గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి. వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్ ఆలయం నంగునూరు మండలంలోని కొనాయపల్లి శ్రీ వెంకటేశ్వరాలయంలో స్వామి వారి వద్ద నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు లతో పాటు మెదక్ పార్లమెంటు ప్రజల ఆశీస్సులతో ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం జరిగిందన్నారు. కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డ నాకు రాజకీయ జీవితం ఇవ్వాలని కోరారు.

## సంపాదకీయం

గురువారం 25-04-2024

# అసలు సమస్యలపై పలాయనవాదం !

ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్న పార్టీలే తమ నిజాయితీని నిరూపించుకోవాల్సి ఉంటుంది. తాము అధికారంలో ఏయే మంచి పనులు చేశామో.. ఎవరెవరికి మంచి జరిగిందో..ప్రజలకు ఏ రకంగా మేలు జరిగిందో చెప్పాలి. కానీ ఈ ఎన్నికల్లో అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీ జీఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి రంగాలపై ఎలాంటి ప్రభావం కలిగిందో వివరించడం లేదు. ప్రజలు ఈ రంగాల్లో ఎంతగా నష్టపోయారో చెప్పడం లేదు. కానీ కొత్త సమస్యలను తెరపైకి తెచ్చి లబ్ధిపొందే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో భాగంగా రెండు సమస్యలను తెరపైకి తెచ్చారు. ఇవి ఎంత వరకు లబ్ధి కలుగచేస్తాయన్నది చూడాలి. ఇవి ఏ మేరకు బిజెపికి ఓట్లు తెచ్చి పెడతాయన్నది చూడాలి. ఇందులో కచ్చతీవు ద్వీపం ఒకటి కాగా...నాటి ప్రధాని మన్మోహన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం మరోటి. ఈ రెంటినీ మోదీ ప్రస్తావిస్తూ ఓట్లకు పోతున్నారు. నిజానికి మంచి పాలన చేసి, దేశానికి మంచి జరిగివుంటే ఇంతగా రచ్చ చేయాల్సిన అవసరం లేదు. యాభైయేళ్ళక్రితం భారత్-శ్రీలంక మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా పాక్ జలసంధిలోని కచ్చతీవు ద్వీపం శ్రీలంక అధీనంలోకి పోయింది. 1974జూన్‌లో ఇందిరాగాంధీ-సిరిమావో బండారునాయకే చేసుకున్న ఈ స్నేహపూర్వక ఒప్పందం మనదేశానికి భద్రతా పరంగా పెద్ద నష్టాన్ని చేకూర్చిందని ప్రధాని నరేంద్రమోదీ తొలిదశ ఎన్నికలకు ముందు ప్రస్తావించారు. కొత్త సత్యాలు బయటపడుతున్నాయని, దేశానికి వ్యూహాత్మకంగా ముఖ్యమైన ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం గా పొరుగుదేశానికి కట్టబెట్టిందని ఆయన ట్వీట్లు చేశారు. తమిళనాడులో ఎలాగైనా కాలూనాలన్న బలమైన కాంక్ష వల్ల కాబోలు, కచ్చతీవుకు సంబంధించి ఏదో కొత్తగా బయట పడిందని మోదీ అన్నారు. కానీ, తమిళనాట డీఎంకె, అన్నాడీఎంకెలకు ఈ అంశం దశాబ్దాలుగా రాజకీయాస్త్రంగా ఉపకరిస్తున్నదే. తమిళ మత్స్యకారులమీద శ్రీలంక దాష్టీకం ప్రదర్శించినప్పుడల్లా తమిళనాడులో రాజుకొనే వేడి ఇదే. కచ్చతీవు అప్పగింత రాజ్యాంగవ్యతిరేకమని 2008లో జయలలిత సుప్రీంకోర్టులో కేసువేయడం, దానిని వెనక్కి తీసుకోవాలంటే యుద్ధం ఒక్కటే మార్గమని అటార్నీ జనరల్ పేర్కొనడం ప్రధానికి తెలియనివేమీ కావు. మోదీ తొలివిడత పాలనలో బంగ్లాదేశ్‌తో చేసుకున్న భూ ఒప్పందంతో కాంగ్రెస్ ఈ కచ్చతీవు ఒప్పందాన్ని పోలుస్తోంది. భారతదేశానికి చెందిన 111 చిన్నాచితకా భూభాగాలను బంగ్లాదేశ్‌కు ఇచ్చేస్తూ, ఈ సరిహద్దుల ఒప్పందం కేవలం భూమికి పరిమితమైనది కాదని, రెండు హృదయాలు కలయికని మోదీ వ్యాఖ్యానించిన విషయాన్ని కాంగ్రెస్ గుర్తుచేస్తూ ఎదురుదాడికి దిగుతోంది. పదేళ్ళపాలన తరవాత, సరిగ్గా లోక్‌సభ ఎన్నికలముందు కచ్చతీవుతో ముడిపడిన దేశసమగ్రత, భద్రత ప్రధానికి గుర్తురావడం విశేషం. ఇందిరా గాంధీ ఎంతో నిర్లక్ష్యంగా ఈ కీలకమైన ప్రాంతాన్ని లంకకు ఇచ్చేశారని బీజేపీ పెద్దలు రాద్ధాంతం చేయడం ఎన్నికల ఎత్తుగడగానే చూడాలి. దేశభద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న మోదీకి కచ్చతీవు ఇంతకాలం గుర్తుకురాకపోవడాన్ని ఏమనుకోవాలి. కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలోకీ, ఇరకాటంలోకి నెట్టడానికి ప్రయత్నించ డంలో భాగమే అన్న విమర్శలపై సమాధానం రావాల్సి ఉంది. ఇక మరో విషయం దేశ సంపదను ఇతరులకు పంపిణీ చేస్తారని చేసిన వ్యాఖ్యలు. వాస్తవ సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మోదీ కొత్త వ్యూహాలు పన్నుతున్నారని, విషపూరిత భాషతో ద్వేష ప్రసంగాలు చేస్తున్నారని, అయితే ఈ అబద్దాల వ్యాపారానికి ముగింపు దగ్గరకొచ్చిందని కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. ప్రజల సంపద అంతా చొరబాటు దారులకు కాంగ్రెస్ తిరిగి పంపిణీ చేస్తుందని ప్రధాని మోదీ రాజస్థాన్ ఎన్నికల ర్యాలీలో చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగగా, కాంగ్రెస్ కూడా భగ్గుమంది. ధరలు పెరుగుదల, నిరుద్యోగం ప్రముఖంగా ప్రస్తావిస్తూ తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన ప్రకటనను షేర్ చేస్తూ మోదీ ప్రస్తావించారు. ప్రధాని మోదీ అనేక సమస్యలపై విషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఒక చిన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలి. 1951 నుంచి ప్రతి పదేళ్ళ కోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల షెడ్యూల్ కులాలు, తెగల జనాభా ఎంత ఉందో వాస్తవంగా తెలుతుంది. 2021లో జనాభా లెక్కలు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు జరగ లేదు. ఈ విషయంలో ప్రధాని ఎందుకు మౌనంగా ఉంటున్నారని కాంగ్రెస్ మరో విషయాన్ని లేవనెత్తింది. దీనిపై కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. ఇది అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి ఈ కుట్ర అని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీని ఓటమి భయం వెంటాడుతోందని, అందు కోసమే రెండు మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలకు తెరలేపారని కాంగ్రెస్ నేతలు విరుచుకుపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లింల కు పంచి పెడుతుందంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిందని, ఏ నాడూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేదని పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎన్నికల వేళ ప్రజలకు సంబంధం లేని రెండు విషయాలపై చర్చ సాగదీస్తున్నారు. పదేళ్లుగా అధికారం లేక చేవచచ్చిన కాంగ్రెస్‌ను మోదీ ఎందుకు ఇంకా వెన్నాడుతున్నారన్నదే సమస్య. ప్రజలకు మంచి చేసే మంచి గురించి చెప్పాలి. కానీ ఏనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మోదీ ప్రస్తావించడం లేదు. తాను చేసింది అంతా మంచి అనే భావనలో ఉన్నారు. అందుకే ఏదో భయం ఆవరించి ఉంటుందని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఈ క్రమంలో ప్రజలు కూడా ఎవరేంటో పరిశీలించుకునే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుతోంది



రంగారెడ్డి : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వఆర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేస్తామ ని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన అన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసగించారు.తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలలో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటితే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాలలో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ అన్నారు.

పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావ్షలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలనుకుంటున్నారు.

మళ్లీ మోసపోదామా..?

అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికలలో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒక్కసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిందో వారిది తప్పు అయితదని కేటీఆర్ ప్రకటించారు.

## మూలం రమేశ్ నామినేషన్ దాఖలు

నెల్లూరు, కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన సిపిఐ(ఎం) అభ్యర్థి కామ్రేడ్ మూలం రమేష్ మంగళవారం ఉదయం నామినేషన్ వేశారు. అంతకు ముందు ఏబీఎం కాంపౌండ్ వద్దనున్న బోసు బొమ్మ సెంటర్ నుండి విఆర్ హై స్కూల్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# బీఆర్ఎస్ భవిష్యత్తుకు పరీక్ష?



హైదరాబాద్, భారత రాష్ట్ర సమితి (బీఆరెస్)గా పేరు మార్చి దేశ రాజకీయాల్లో ఛక్రం తిప్పాలని భావించిన ఆ పార్టీ ఒక్క ఓటమితో బొక్కాబోర్లాపడింది. ఎన్నికలకు ముందే ఎజెండా మార్చి తిరిగి తెలంగాణ సెంటిమెంటుతో మరోసారి గట్టెక్కాలని భావించినా నెత్తినపెట్టుకున్న ప్రజలే పాతాళానికి పడేశారు. నిన్నటి వరకు అధికారంలో ఉన్న పార్టీ ఇప్పుడు గుక్కతిప్పుకోలేని దుస్థితి చేరింది. తాజా లోక్ సభ ఎన్నికల రిజల్టుతో పాటు, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి, పార్టీ తాజా ఈ పరిస్థితికి తీసుకునే గుణపాఠం పైన్నే ఆ పార్టీ భవితవ్యం ఆదారపడి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటి వరకు మాత్రం ఆ పార్టీ అధిష్టానం ఓటమిపై పెద్దగా ఆత్మవిమర్శగానీ, పూర్తిగా సమీక్షించినట్లు లేదు. తాజాగా ఇదే విషయాలను అదే పార్టీకి చెందిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూటిగానే లేవనెత్తడం ఆ పార్టీ తాజా పరిస్థితికి అద్ధంపడుతోంది. రానున్న రోజుల్లో చాలా మంది నాయకుల నుంచి ఇలాంటి అసమ్మతి మాటలను ఎక్కువగా వినాల్సివస్తోంది.ఒక్క ఓటమేగదా? అని లైట్ తీసుకుంటే%ొ%.బీఆర్ఎస్ కు పక్కలో బల్లెమైంది. ఆ పార్టీని రాజకీయ లెక్కల్లోనే లేకుండా చేసే పరిస్థితి దాపురించింది. దశాబ్దన్నర తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, దశాబ్దకాల అధికారం అనుభవించిన పార్టీ ఒక్క ఓటమికే చక్కరొచ్చింది. వంద రోజుల్లో రాష్ట్రంలో జరిగిన ఈ పరిణామం రాజకీయవర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. రాజకీయ పరిశీలకులు సైతం ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వెయ్యిగొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు దెబ్బతిన్నట్లుగా బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి దిగాలుగా మారిందనే చర్చ సాగుతోంది.అసెంబ్లీ ఎన్నికలు ఆగం చేయగా కళ్ళముందున్న లోక్ సభ ఎన్నికల గండాన్ని గట్టెక్కి కొన్ని స్థానాల్లోనైనా 'పరువు' నిలబెట్టుకోవడం ఆ పార్టీకి అందించే అత్యవసరమైన ఆక్సిజన్ గా మారనున్నది. అనేక అవాంతరాల మధ్య సానుకూల పరిస్థితి కోసం కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబం సర్వశక్తులొడ్డుతోంది. లోక్ సభ ఎన్నికల ఫలితాలు కనీసం ఊపిరిపోయకపోతే ఆ పార్టీ రాజకీయ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారుతోందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారానికి దూరం చేసినా 39 మంది ఎమ్మెల్యేలను ఇచ్చి బలమైన ప్రతిపక్షంగా మసలుకోవాలనే సున్నితమైన హెచ్చరికను జారీ చేశారు. మార్పునకు పట్టంకడుతూ కాంగ్రెస్ ను అధికార పీఠపై కూర్చోబెట్టినప్పటికీ ఏకపక్ష మెజార్టీ ఇవ్వకుండా తెలంగాణ ప్రజలు తమ విజ్ఞతను ప్రదర్శించారు.

నిన్నటి వరకు కారు ఓవర్ లోడ్

నిన్నటి వరకు ఎవరు ఏ పార్టీలో గెలిచినా బీఆర్ ఎస్ పార్టీలోకి చేరిపోయేవారు. చేరకుంటే నయన్నో, భయన్న్న చేర్పించుకునే వారు. అనేక ఒత్తిడులు ఎదురైన తెలంగాణ ఉద్యమకాలమంతా పార్టీ మారేందుకు వెనుకంజ వేసిన కరుడుగట్టిన పార్టీల నాయకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, అప్పటి టీఆర్ ఎస్ అధికారంలోకి రావడంతో తెల్లారేసరికి పార్టీ మారిపోయారు. గత పదేండ్లు తెలంగాణలో ఇదో నిత్య కార్యక్రమంగా సాగిపోయింది.ఒక్క మాటలో చెప్పాలంటే ఒకరో ఇద్దరో మినహా ఫలనా నాయకుడు పార్టీ మారడనే అభిప్రాయానికి తావులేకుండా పోయింది. వారు వీరు అనేదీ లేకుండా అన్ని పార్టీలకు చెందిన వారంతా బీఆర్ఎస్ లో చేరిపోయారు. కాదు%ొ%కాదు చేర్పించుకున్నారనే అభిప్రాయం ఉంది. విపక్షాలకు పోటీచేసే గట్టి అభ్యర్థిలేకుండా చేసే ప్రయత్నంలో కేసీఆర్ విజయవంతమయ్యారని చెప్పవచ్చు. కారు ఓవర్ లోడ్ తో ఉందనే విమర్శలు వెల్లువెత్తినా విపక్షాలను బలహీనపరచడమే తనకు బలమనే రాజకీయ సూత్రాన్ని కేసీఆర్ తూచా తప్పకుండా పాటించారు.నిన్నటి వరకు ఆ పార్టీ అత్యంత బలమైన పార్టీగా ఉన్నది. మరో మాటలో చెప్పాలంటే లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మున్సిపల్ కార్పొరేషన్ లు, జిల్లా పరిషత్ లు, మండల, గ్రామ స్థాయి వరకు అంతా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులే ఉన్నారు. వేళ్ళ మీద లెక్కించేంత మంది మాత్రమే విపక్ష పార్టీ ప్రతినిధులున్నారు. ఓ మోస్తారు సంఖ్యలో విపక్షాలు గెలిచినా తెల్లవారేసరికి గులాబీ గూటికి చేరిపోయే వారు. దీంతో గత రెండు టర్ములు రాష్ట్రంలో విపక్షాల పరిస్థితి దయనీయంగా సాగింది.

తీరని మూడవసారి ముచ్చట

అసెంబ్లీ ఎన్నికల వరకు మూడవసారి ముచ్చటగా అధికారం, వందకు పైగా సీట్లు మనవే అంటూ గంభీరంగా ప్రకటించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల విలక్షణ తీర్పుతో ఓటమిపాలైంది. ఎన్నికలన్న తర్వాత గెలుపోటములు సహజం ఈ అనుభవం బీఆర్ఎస్ కు, ఆ పార్టీ అధినేత కేసీఆర్ కూ బాగానే ఉంది. ఇక పార్టీ ఫిరాయింపులు, జంప్ జిలానీలు, మార్పులు, చేర్పులు కూడా అనుభవించారు. కానీ, గత దెబ్బలకు, ఈ దెబ్బకు చాలా తేడా ఉందని తేటతెల్లమైతోంది.

కనిపించని ఆత్మవిమర్శ ఓటమిపై సమీక్ష

ఒక్క ఓటమి ఉక్కిరిబిక్కిరి చేసినప్పటికీ బీఆరెస్ లో పెద్దగా మార్పు కనిపించడంలేదు. పాత పద్ధతిలో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారనే విమర్శ ఉంది. ఓటమికి, ఈ పరిస్థితికి కారణాలేంటివనీ ఇప్పటి వరకు ఆత్మవిమర్శ చేసుకున్నదిలేదు. తెలంగాణ భవన్ లో సమీక్షలు నిర్వహించామని చెబుతున్నప్పటికీ అవన్నీ లోక్ సభ ఎన్నికల సమావేశాలుగా కొనసాగాయని చెబుతున్నారు.ఎన్నికలు మెడమీద ఉన్నందున జరిగిన తప్పులను ఏకరువుపెడితే నాయకత్వం పై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉందని లోతైన సమీక్షకు వెనుకంజవేశారనే చర్చ సాగుతోంది. పార్టీ ముఖ్యనాయకత్వం తమ తీరు మార్చుకోకుండా, గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం పై చర్యలు చేపట్టకుంటే ఫిరాయింపులు సర్వ సాధారణమైన ఈ కాలంలో తెలంగాణ సెంటిమెంట్ పనిచేయని సందర్భంలో బీఆరెస్ లాంటి ప్రాంతీయ పార్టీని పరిరక్షించుకోవడం పరీక్షే.ఆ పార్టీ అధినేత కేసీఆర్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా క్షేత్రస్తాయిలో ప్రచారాన్ని కొనసాగించేందుకు బస్సు యాత్ర చేపట్టడం వల్ల కొంతైనా పార్టీ కేడర్ కు విశ్వాసం పెరుగుతోంది. ఎంపీ ఎన్నికల్లో కొంతైనా ఫలితాలు సానుకూలంగా వస్తే దాని నుంచి ఊపిరిపీల్చుకుని తర్వాత పార్టీని కింది నుంచి నిర్మాణం చేసుకునేందుకు చాన్సు దక్కుతోంది. కానీ, రెండు జాతీయ పార్టీలు పొంచి ఉన్న సందర్భంలో ఆ మాత్రం సమయం లభిస్తుందా? కేసీఆర్ వయస్సు తదితర కారణాల రీత్యా సాధ్యమవుతోందా? అనే సందేహాలున్నాయి.

'అవిశ్వాసం'తో పార్టీ మార్పు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే క్షేత్రస్థాయిలో నాయకులు చేజారి పోవడం ప్రారంభమైంది. ముఖ్యంగా అందివచ్చిన అవిశ్వాస తీర్మానాలను వినియోగించుకుని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మండల పరిషత్ లను చేజిక్కించుకునే పని ఒక వైపు కొనసాగుతోంది. అధికారం కోల్పోయినప్పటి నుంచి జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా ప్రజా తీర్పు నుంచి కోలుకోకముందే పార్లమెంట్ ఎన్నికలురావడం 'అగ్ని పరీక్ష'గా మారింది. తిరిగి లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు పార్టీ సమాయత్తమవుతున్న తరుణంలో గట్టి దెబ్బతగిలింది. సిట్టింగు ఎంపీల్లో మెజార్టీ పార్టీ చేజారిపోయారు.సగం మంది బీజేపీలో చేరితే మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. నిన్నటి వరకు ఎంపీలుగా ఉన్న సిట్టింగుల్లో కొందరిని మార్చాలని పార్టీ అధిష్టానం ఆలోచన చేస్తుండగా పార్టీలు మారిపోయారు. కొందరు టికెట్ రాదని మారిపోతే, మరికొందరు ఇతర పార్టీల్లో టికెట్ రావడంతో మారిపోయారు. కొందరు మాత్రం ఈ పార్టీ పక్షాన పోటీచేస్తే గెలవడం కష్టమని భావించి పార్టీ ఫిరాయించారు. అభ్యర్థులుగా ప్రకటించిన తర్వాత గడ్డం రంజింత్ రెడ్డి, కడియం కావ్యలు కాంగ్రెస్ లో చేరిపోవడం ఆ పార్టీ గెలుపు గుర్రం కాకపోవడమే కారణమని చెప్పవచ్చు. రాష్ట్రలోని 17 స్థానాల్లో పోటీలో నిలుపగల నాయకులు ఆ పార్టీలో ఉన్నప్పటికీ నిన్న అధికారంలో ఉన్నప్పటికీ పరిస్థితికి, ఓటమి తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారైంది.

కాంగ్రెస్ లక్ష్యంగా బీఆరెస్ విమర్శలు

తమను ఓడించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా బీఆరెస్ తన దాడిని కొనసాగిస్తోంది. రాష్ట్రంలో తక్షణ ప్రత్యర్థి కాంగ్రెస్ అయినప్పటికీ, బీజేపీ కూడా ఆ పార్టీని మింగేసేందుకు కాచుకకూర్చున్నదని తెలిసీ ఆ పార్టీని పెద్దగా విమర్శించకపోవడం చర్చనీయాంశంగా మారింది. అప్పుడప్పుడు విమర్శలు చేస్తున్నప్పటికీ బీఆరెస్, బీజేపీ మధ్య దోస్తీ ఉందనే విమర్శలున్నాయి.ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాలుగునెలల క్రితమే అధికారంలోకి వచ్చినప్పటికీ ఆ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలనే హామీ ఇవ్వడం ఇప్పుడు బీఆరెస్ కు బీజేపీకి కూడా ఆయుధంగా మారింది. ప్రధానంగా బీఆరెస్ మాత్రం ఆరు గ్యారంటీల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి వాటిని అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాంగ్రెస్ కంటే, బీఆరెస్ కే ఎక్కువ తెలిసికూడా తమ రాజకీయ ప్రయోజనాలున్నందున ఆరు గ్యారంటీల అమలును టార్గెట్ చేస్తున్నారు.మరో వైపు బీజేపీ మోదీ ఛరిష్మాపై ఆధారపడి ఎన్నికల్లో ముందుకు సాగుతోంది. ఈ త్రిముఖ పోటీలో బీఆరెస్ కనీసంగానైనా ఎంపీ స్థానాలు దక్కించుకుంటే పార్టీని నిలబెట్టుకునే అవకాశం ఉంది. తిరిగి పార్టీని క్షేత్రస్థాయి నుంచి నిర్మించి చిత్తశుద్ధితో ముందుకు పోతే తప్పితే అధికారానికి బాగా అలవాటు పడిన పార్టీలో వచ్చే ఐదేళ్ళ వరకు నాయకులు, కేడర్ ను కాపాడుకోవడం అంత ఈజీ కాదంటున్నారు.

# అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

హైదరాబాద్,అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో మంత్రులు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

# ధాన్యానికి పెరుగుతున్న డిమాండ్

నిజామాబాద్,ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గుచూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

# రంగంలో ట్రబుల్ షూటర్ డీకే

హైదరాబాద్,ప్రధానపార్టీలన్నీ కన్నేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ ఒకే ఒక్క పార్లమెంటు సీటు... పొలిటికల్‌గా పొగలు రాజేస్తోంది. మిగతా పదహారూ ఒక లెక్క..ఆ ఒక్కసీటూ మరో లెక్క అన్నట్లుగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాక రేపుతోంది ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది.ప్రధానపార్టీలన్నీ కన్నేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ ఒకే ఒక్క పార్లమెంటు సీటు%ొ% పొలిటికల్‌గా పొగలు రాజేస్తోంది. మిగతా పదహారూ ఒక లెక్క..ఆ ఒక్కసీటూ మరో లెక్క అన్నట్లుగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాక రేపుతోంది ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది. దీని కారణం ఆ ముగ్గురు మంత్రులేనట.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటిగా నిలబడి పార్టీని గెలిపించిన ఆ ముగ్గురే.. లోక్‌సభ ఎన్నికల్లో పంతాలకు పోతున్నారట. ఈ ఎపిసోడ్‌లోకి కర్ణాటక ఢిప్యూటీ సీఎం డికె శివకుమార్ ఎంట్రీ ఇవ్వబోతున్నారట.ఫైర్‌బ్రాండ్ ఉండగా ఆ సీటు వైపు చూసే సాహసం కూడా ఎవరూ చేయరనుకున్నారు. కానీ అధికారపార్టీలో ముఖ్యనేతలంతా టికెట్ ప్లీజ్ అంటూ క్యూ కడుతున్నారు. ముగ్గురు మంత్రుల కుటుంబాలనుంచి టికెట్లకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. లోకల్‌గానే పొజిషన్ టైట్‌గా ఉంటే.. వేరే ప్రాంతాల సీనియర్లకు కూడా ఆ సీటే హాట్‌కేకులా కనిపిస్తోంది.తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత, ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు గాను 9 స్థానాలను గెలుచుకున్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా అవతరించింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. జిల్లాలో 10 మంది ఎమ్మెల్యేలకు 10 మంది ఉన్నారు. ఈ క్రమంలో ఖమ్మంలో గెలుపెవరిది అంటే అక్కడి ఫలితాలు, ఓటరు రాజకీయ చైతన్యం కాస్తా విశ్లేషకులను ఆలోచింపచేస్తోంది. ఇందిరాగాంధీ గాలి వీచినా.. ఎన్టీఆర్ హవా కొనసాగినా.. బీఆర్ఎస్ దూసుకెళ్లినా.. ఇందుకు భిన్నంగా తీర్పు ఇస్తున్నారు జిల్లా ఖమ్మం ఓటర్లు.రాష్ట్రమంతా ఓ గాలి వీచినా.. ఆ జిల్లా మాత్రం నేను సెపరేటు అంటోంది. హేమాహేమీలు తమ లెజెండరీ హవాలో రాష్ట్రం మొత్తం ఊడ్చేసినా తాను మాత్రం ఎవరికి అర్థం కాను అంటోంది. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఆ జిల్లా రూటే సెపరేటు. అక్కడి ఓటర్ల నాడి పట్టడం రాజకీయ పార్టీలకు విషమ పరీక్షే. గడిచిన కొన్ని దశాబ్ధాలుగా వచ్చిన ఫలితాలు గమనిస్తే ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అన్ని పార్లమెంట్ సెగ్మెంట్‌లు వేరు.. ఆ సెగ్మెంట్ వేరు. ఈసారి ఓటరు అక్కడ ఎవరికి పట్టం కట్టబోతున్నారన్నదీ ఆసక్తికరంగా మారింది.సహజంగానే ఖమ్మం లోక్‌సభ సీటును గెలవడం కాంగ్రెస్‌కు కేక్‌వాక్ అయితే సరైన అభ్యర్థిని ఎంపిక చేయడం ఆ పార్టీకి పెద్ద సమస్యగా మారింది. నామినేషన్ల సమర్పణకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నా.. భారీ పోటీ కారణంగా సరైన అభ్యర్థిని ఎంపిక చేయలేకపోయింది. ప్రధానంగా ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మధ్య పోటీ నెలకొంది.శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ కావాలని కోరుతుండగా, విక్రమార్క తన భార్య మల్లు నందిని కోసం లాబీయింగ్ చేస్తున్నారు. మరో మంత్రి తమ్మల నాగేశ్వరరావు కూడా ఇదే స్థానం నుంచి తన కుమారుడుని పోటీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ముగ్గురు ఉమ్మడి ఖమ్మం జిల్లా వారే కావడం విశేషం. ముగ్గురిలో ఎవరినైనా ఎంపిక చేయడంలో హైకమాండ్ ఇరుకున పడింది. సమస్యను నిర్ణయించుకోలేక కాంగ్రెస్ హైకమాండ్ ఈ విషయాన్ని దాని ట్రబుల్ షూటర్, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అప్పగించిందట. ఈ అంశంపై చర్చించేందుకు ఆయన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇద్దరినీ బెంగళూరుకు పిలిపించారు.

## బంగారం ధరలతో దడ

హైదరాబాద్, బంగారం పేరు వింటనే దడ పుట్టే పరిస్థితి వచ్చింది. ఆల్‌టైమ్ రికార్డ్‌తో గోల్డ్ ధరలు పరుగులు పెడుతున్నాయి. కేవలం రెండు నెలల్లోనే సుమారు రూ. 15 వేల వరకు బంగారం ధర పెరగడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ వాతావరణ నేపథ్యంలో గోల్డ్ ధరలు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నాయి. ఇక ఈ ఏడాది చివరి నాటికి తులం బంగారం ధర కచ్చితంగా రూ. 80 వేల వరకు చేరుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే వరుసగా ప్రతీ రోజూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలకు గత రెండు రోజులుగా బ్రేకులు పడుతున్నాయి. సోమవారం స్వల్పంగా తగ్గి బంగారం ధర మంగళవారం మరోసారి తగ్గుముఖం పట్టింది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో బంగారం ధరలో కాస్త తగ్గుదల కనిపించింది. మరి ఈ రోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,690కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,830గా ఉంది. ఇక ముంబయిలో 22 క్యారెట్ల ధర రూ. 67,540, 24 క్యారెట్ల ధర రూ. 73,680 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 68,440, 24 క్యారెట్ల ధర రూ. 74,660 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 67,540 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,540కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతోపాటు విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దిలా ఉంటే వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈరోజు కిలో వెండిపై రూ. 100 వరకు తగ్గింది. దీంతో ఢిల్లీతో పాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 85,400గా ఉంది. అలాగే చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 88,900 వద్ద కొనసాగుతోంది.

## మోడీను నమ్ముకున్న బిజెపి

హైదరాబాద్,తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. మోదీ ఛరిష్మాతో 12 సీట్లు సాధిస్తామని రాష్ట్ర బిజెపి నేతలు బలంగా నమ్ముతున్నారు. అన్నిటికీ నమో అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వబోతున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్దేశం చేసింది. క్షేత్రస్థాయిలో తమకు సానుకూలంగా ఉన్న అంశాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగా దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బిజెపి అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడువు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరువయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరుకు గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## టీడీపీ జనసేనలకు తలనొప్పేనా ?

అమరావతి,దేశంలో మరోసారి అధికారంలోకి వస్తుందని బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. జగన్ వల్ల అన్ని విధాలుగా దెబ్బ తిన్న ఏపీ కోలుకోవాలంటే కేంద్ర సాయం తప్పనిసరి అని అంటున్నారు. అది నిజమే. ఏపీకి కేంద్రం మద్దతు అన్ని విధాలుగా అవసరం. బీజేపీతో పొత్తు వల్ల దానితో పాటుగా ఏపీలో వ్యవస్థలను సక్రమంగా పనిచేసేలా చూసుకోవడం వంటివి కూడా ఉన్నాయి. ఇంకా తెర వెనక చాలా మరెన్నో ఆశలు ఉన్నాయని చెబుతారు.సరే ఇవన్నీ ఒక ఎత్తు అయితే బీజేపీ వల్ల ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఆ పార్టీ ముస్లిం మైనారిటీ వ్యతిరేకంగా వ్యవహరి స్తుందని, బలహీన వర్గాలు దూరం అవుతారని భయాలు వ్యక్తం అవుతున్నాయి. వీటికి అదనంగా ఏపీలో చూస్తే ప్రత్యేక హోదా ఇవ్వడం లేదు, పోలవరం నిధులు ఇవ్వడం లేదు, రాజధానికి ఆసరాగా ఉండటం లేదు, ఆఖరుకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అన్న గుదిబండ కూడా ఉంది.పోనీలే వీటికి కూడా ఏదో విధంగా కొనసాగింపు చేసుకోవచ్చు అనుకున్నా బీజేపీతో పొత్తు కుదిరిన వెంటనే యూనిఫాం సివిల్ కోడ్ ని అమలు చేస్తున్నట్లుగా ప్రకటించేసింది. దాంతో ప్రధానంగా ఒక వర్గం గుర్రుగా ఉందని టాక్ ఉంది.ఇపుడు మోడీ తన ప్రసంగాలలో ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారు అని ఇండియా కూటమి మండిపడుతోంది. ఇంతకీ మోడీ ఏమిటి అన్నారు అంటే ఆయన ఎన్నికల వేళ ముస్లిమ్స్ ని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలే చేశారు. ఎన్నికలు వచ్చేసరికి ముస్లిమ్స్ కి కాంగ్రెస్ దన్నుగా ఉంటుందని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల సంపద మొత్తం ముస్లిం లకు పంచుతారని హాట్ కామెంట్స్ చేసారు. దేశంలో వనరుల మీద ముస్లింలకే తొలి హక్కు అని యూపీఏ హయాంలో పేర్కొన్నారు అని కూడా ఆయన చెప్పడం విశేషం. ఇలా

# కేరళపై రాహుల్ విమర్శల్లో వాస్తవమెంత?



న్యూఢిల్లీ,నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగ స్వామ్య పక్షాలతో కలసి ఐక్య అవగా హన, ఉమ్మడి ప్రణాళికను రూపొం దించుకోలేదు. 'ఇండియా' కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు. ఎవరి దారి వారిదే. బిజెపి లాంటి బలమైన పార్టీతో పోరా డుతున్నామనే సోయి కాంగ్రెస్‌కు ఉన్నట్లు కనపడటం లేదు. ముఖ్యంగా సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రా యాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చలేదని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. సిఎఎ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళి కలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ విపక్ష రాష్ట్రాల ముఖ్యమంత్రులను బిజెపి ప్రభుత్వం తన దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ వెంటపడి వేధించినట్లుగా, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంట ఎందుకు పడటం లేదంటూ ప్రశ్నంచారు. పైగా ఎల్‌డిఎఫ్‌తో బిజెపికి దోస్తీ కుదిరిందా! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నాయని వాపోయారు. అందుకే బిజెపిని ఎల్‌డిఎఫ్ విమర్శించటం లేదని, అందుకే బిజెపి దాడి చేయకుండా మిన్నకుందా? అంటూ ఈ అసంబద్ధమైన ప్రశ్నలు వేశారు. నిజానికీ కేరళలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు చాలా తక్కువగా కనపడుతున్నాయి. పైగా కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రుల సంతానం సొంత పార్టీని విమర్శిస్తూ బిజెపిలోకి చేరిపోవడంతో కాంగ్రెస్ పునాదులు కృంగిపోయాయి. కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ కారణాలతో బిజెపి పంచన చేరుతున్నారు. అందుకే రాహుల్ ఫ్రస్ట్రేషన్‌లో ఉండి, వాస్తవాలు మరచి చేసిన విమర్శలో డొల్లతనం కనపడుతున్నది. పైగా, గతంలో కాంగ్రెస్ బిజెపితో జతకట్టి సిపిఎం పై పోరాడిన చరిత్రను రాహుల్ అంతత్వరగా మరిచారా? నిజానికి సిపిఎం మొదటి నుండి బిజెపికి, కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తుంది. అవి రెండూ బూర్జువా పార్టీలే అనే అవగాహన మొదటి నుండి చేసేదే. బిజెపి మతతత్వాన్ని, నియంతృత్వ ధోరణినిని దేశ వ్యాప్తంగా వామపక్షాలు చేసినంత తీవ్ర విమర్శలు మరే పార్టీ అయిన చేసిందా? కాంగ్రెస్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. గతంలో కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు గల్లీ నుండి ఢిల్లీ దాకా, పాతాళం నుండి ఆకాశం అంచుల వరకు కాంగ్రెస్ వివిధ స్థాయిల్లో చేసిన అవినీతి, అధికార దుర్వినియోగ చరిత్ర ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం గుప్పిటలో ఉంది. అందుకే బిజెపి కాంగ్రెస్ ను శాశ్వతంగా అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నది. తన దర్యాప్తు సంస్థలను అందుకోసం కాంగ్రెస్ పైన, ఇతర విపక్షాలపైకి ఉసిగొల్పుతుంది. అయితే కాంగ్రెస్ గతంలో చేసిన అవినీతి, అధికార దుర్వినియోగం సిపిఎం చేయలేదు. కనుక బిజెపికి కక్ష తీర్చుకోవడానికి అవకాశం లేకపోయింది. అంతేకానీ బిజెపికి వామపక్షాలపై ప్రేమ ఉండి కాదు. ఇంత వరకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను వామపక్షాలు ఎప్పుడూ, ఎక్కడా, ఎన్నడూ సమర్థించలేదు. పైగా బిజెపి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రతి సందర్భంలోనూ ఘాటుగా విమర్శించింది కూడా. బిజెపితో పోరాడటానికి సర్వదా సిద్ధమైన వామపక్షాలతో మిత్రత్వం పెంచుకోవడానికి బదులుగా ఇలా రాజకీయంగా పతనమవుతూ రాహుల్ గాంధీ మాట్లాడటం పెద్ద తప్పు. ఆయన ఉపన్యాసం పరోక్షంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పైన తప్పుడు కేసులు పెట్టమని మోడీని వేడుకున్నట్లుగా కనపడుతున్నది తప్ప మరొకటి కాదు. కాబోయే ప్రధానిగా రాహుల్ గాంధీని ఊహించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఇతర అభిమానులు రాహుల్ గాంధీకి అంత పరిణతి ఉందా! అని ప్రశ్నించుకోవాలి. ఇంకా ఆ దశకు రాహుల్ చేరుకోలేదని ఆయన మాటలు, చేతలు దేశ ప్రజలకు తేటగా తెలుపుతున్నాయి. తనకు మిత్రులెవరో, శత్రువులెవరో గుర్తించలేని అస్పష్టత ఆయన మాటల్లో కనపడుతున్నది. ఈ అసంబద్ధ మాటలే 'ఇండియా' కూటమిని ఐక్యత లేకుండా బలహీనం చేస్తుంది. నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగస్వామ్య పక్షాలతో కలసి ఐక్య అవగాహన, ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకోలేదు. 'ఇండియా' కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు. ఎవరి దారి వారిదే. బిజెపి లాంటి బలమైన పార్టీతో పోరాడుతున్నామనే సోయి కాంగ్రెస్‌కు ఉన్నట్లు కనపడటం లేదు. ముఖ్యంగా సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రాయాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సిఎఎ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం. ఈ ప్రధాన అంశాలపై పోరాడిన చరిత్ర కూడా కాంగ్రెసు శ్రేణులకు లేదు. పైగా సిఎఎకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలతో కలసి కేరళ ప్రభుత్వం నిరసన తలపెడితే చివరి క్షణంలో కాంగ్రెస్ మెల్లగా వెనక్కు జారుకుంది. ఈ విషయంలో కాంగ్రెస్ తమ ఉద్దేశాలను ప్రజలకు చెప్పితీరాలి. అలాగే జమ్మూలోని కథువాలో 8 ఏళ్ళ బాలిక మీద అత్యాచారం, హత్య చేసిన ఉదంతం దేశంలో తీవ్ర సంచలనం కలిగించిన విషయంగా అందరికీ తెలిసిందే. ఈ కథువా ఉదంతంలో నిందితులకు మద్దతుగా ప్రదర్శనలు చేసిన వారిలో ఒకడైన బిజెపి నేత చౌదరి లాల్ సింగ్‌ను స్వయంగా రాహుల్ గాంధీ గత నెలలో కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడం దేశ ప్రజలకు ఆశ్చర్యం, ఆందోళన కలిగించింది. ఇప్పుడు ఏకంగా ఆ నిందితుడు చౌదరీ లాల్ సింగ్‌ను ఉదంపూర్ లోక్‌సభ అభ్యర్థిగా కాంగ్రెస్ నిలిపడం దేశాన్ని షాక్‌కు గురిచేసింది. ఇదేనా దేశ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చే హామీ. రాజకీయంగా బిజెపిని వ్యతిరేకించడం అంటే? ఎన్నికల బాండ్ల కుంభకోణంలో బిజెపి ప్రధానంగా లాభపడిన మాట నిజమే. అది దేశ సంపదను లూటీ చేసిందని రాహుల్ విమర్శించాడు. బాగానే ఉంది. కానీ, కాంగ్రెస్ కూడా అదే ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 1,952 కోట్లు లబ్ధి పొందిన రెండవ అతి పెద్ద పార్టీ. అది మాత్రం లూటీదారుడు ముద్ర పడకుండా తప్పించుకుంటుందా? కాంగ్రెస్ ఇప్పటికైనా తన ఎన్నికల ప్రచారంలో ఊహలు, భ్రమలు వీడాలి. తన పార్టీ ప్రణాళికలో ఆచరణ సాధ్యమైన విషయాలను మాత్రమే ప్రధానంగా ప్రస్తావించాలి. ఆచరణ సాధ్యం కాని వాటిని బహిరంగంగా ప్రకటించి వాటిని వదులుకోవాలి. ఇప్పటికే కర్నాటకా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అలవిగాని ఎన్నికల వాగ్దానాలు చేశాయి. వాటిని ఆచరణలో నెరవేర్చలేక నానాఅగచాట్లు పడుతున్నాయి. బిజెపి ఎన్నికల గ్యారెంటీలోని లోపాలను కూడా కాంగ్రెస్ సహేతుకంగా విమర్శించాలి. అంతేగానీ బలమైన బిజెపిని ఎదుర్కొనే భావసారూప్యం గల మిత్రపక్షాలలో చీలికలు తీసుకు రావడానికి రాహుల్ మాటలు, చేతలూ దోహదం చేయకుండా చూసుకోవాలి. చేసిన తప్పులు సరిదిద్దుకోలేకపోతే ముప్పును ఎదుర్కోక తప్పదు.

## శక్తి స్వరూపాన్ని చూడగలమా!

తిరుమల,చాలామంది ఇప్పటికీ దేవుడు ఉన్నాడా..ఉంటే చూపండి అన్న వింతవాదన చేస్తుంటారు. ఉంటే ఎలా ఉంటాడో చూపాలంటారు. నిజానికి దేవుడు శక్తి స్వరూపం..ప్రతి అణువులో వివిధ రూపాల్లో ఉంటాడన్న నిజం తెలుసుకోవడం లేదు. నిజానికి దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి- ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు. దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది. విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమాత్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మంటుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి- భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ

# బరి తెగించిన విద్వేషం...



న్యూఢిల్లీ,ఏ ఎన్నికల్లో గెలవాలన్నా బిజెపి ఎంచుకునే అస్త్రం మతోన్మాదాన్ని రాజేసే విద్వేష కుట్రలని ఇప్పటికే పలుమార్లు రుజువైంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే దారిని రహదారిలా చేసుకున్నారని తాజాగా రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీలలో ప్రధాని నరేంద్ర మోడీ లంకించుకున్న వివాదస్పద వ్యాఖ్యల నిదర్శనం. ఆదివారం రాజస్థాన్‌లో పలు బహిరంగసభల్లో ప్రసంగించిన మోడీ, క్షేత్ర కాంగ్రెస్ అధికారంలోకొస్తే ప్రజలు కష్టపడి సంపాదించుకున్న స్థిర, చరాస్తులను ముస్లింలకు పంచుతారని విద్వేషపూరితంగా మాట్లాడారు. అంతేనా, వ్యక్తులు సంపాదించుకున్న బంగారం, వెండి, భూములు, నగదు, మొత్తం సంపదను ఎక్కువ మంది పిల్లలు కలిగిన వారికి, చొరబాటుదారులపరం చేస్తారని, అందుకు మీరు సమ్మతిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీది అర్బన్ నక్సల్ మనస్తత్వమని, మహిళలు పవిత్రంగా భావించే మంగళసూత్రాలను సైతం లాక్కొని పంపిణీ చేస్తారని ఉన్మాదపూరిత వ్యాఖ్యలు చేశారు. మోడీ వీరంగం వెనుక పరమార్థం అంతబట్టకపోవడానికి పెద్దగా పరిశోధించడానికేమీ లేదు. స్థానిక పదేళ్ల పాలన వెలగబెట్టిన బిజెపి ప్రభుత్వానికి, ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పుకోడానికి ఏమీ లేదు. అందుకే ఇటువంటి కుట్రలు, పన్నాగాలు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి, నిరుద్యోగం, పెట్రోలు, డీజిల్ ఛార్జీల పెంపు, నిత్యావసర ధరల పెరుగుదల, రైతుల దోపిడీకి అనుకూల విధానాలు...చెప్పుకుంటూ పోతే మోడీ ప్రభుత్వ వైఫల్యాల చిట్టా కొండవీటి చాంతాడంత ఉంటుంది. వీటికి తోడు మతపరంగా ప్రజల నిట్టనిలువునా చీల్చే మెజార్టీ మతోన్మాదం, రాజ్యాంగం ధ్వంసం, ప్రజాస్వామ్య హక్కుల హననం, నిరంకుశత్వం ఉండనే ఉన్నాయి. మోడీ ప్రభుత్వ దుర్మార్గాలు ఎన్నికల్లో బిజెపి, ఎన్‌డిఎ పార్టీల కంటిపై కునుకు పట్టనీయట్లేదు. ప్రజా వ్యతిరేకత నుంచి బయట పడటానికి, జనం దృష్టిని వాస్తవాల నుంచి వేరేవైపు మళ్లించడానికి బిజెపి అమ్ముల పొదిలో ఎప్పుడూ హిందూమతోన్మాదం ఆయుధం సిద్ధంగా ఉంటుంది. అదే రాజస్థాన్‌లో ప్రధాని నోట జాలువారిన విద్రోహ వ్యాఖ్యానాల పూర్వరంగం. దేశం వికసిత భారత్ వైపు దూసుకెళుతోంది, ఎన్నికల్లో 400 సీట్లు సాధించి మూడోసారి హ్యాట్రిక్ కొడతామని ఊరేగుతున్న నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి నేతలు ఒక్కసారిగా అభివృద్ధి గురించి వదిలేసి హిందూ, ముస్లింల మధ్య ఉద్రిక్తతలు పెంచే మాటలెందుకు?దేశంలో శుక్రవారం 102 స్థానాల్లో తొలిదశ ఎన్నికలు ముగిశాయి. పోలింగ్ జరిగిన ఆయా ప్రదేశాల్లో బిజెపి పట్ల ఓటర్లు చూపించిన తీవ్ర స్థాయి విముఖత బిజెపి నేతలకు అర్థమైంది. మిగిలిన ఆరు దశల్లో జరగనున్న ఎన్నికల్లో అటువంటి పరిస్థితులే ఎదురయ్యేలా ఉండవని బెంబేలెత్తిన బిజెపి గణాలు ప్రజలను తప్పుదారి పట్టించి, మత ఉద్రేకాలు పెంచి, ఒక మతం వారి ఓట్లను తమ వైపు సమీకరింపజేసుకొని, రాజకీయంగా లబ్ధి పొందేందుకు మోడీ, అమిత్‌షా, నడ్డా, యోగి, వంటి వారు హిందూ మతోన్మాద జెండాను భుజానికెత్తుకున్నారని జరుగుతున్న పరిణామాలను చూస్తే. గతంలోనూ అయోధ్య, కార్గిల్, 370 ఆర్టికల్, పుల్వామా వంటి వాటిని ప్రయోగించారు. ఇప్పుడూ రామాలయ నిర్మాణం, యుసిసి, సిఇ, హిందీ, సంస్కృత భాషల బలవంతపు చొప్పింపు, పాలనలో, విద్యలో, చివరికి దూరదర్శన్ చిహ్నాలకు కాషాయరంగు, గోవుల పరిరక్షణ పేరుతో దళితులు, ముస్లింలపై తెచ్చిన పాశవిక దాడులు, గణేష్ ఉత్సవాలు, శ్రీరామనవమి, హనుమత్ జయంతి శోభాయాత్రలు. మోడీ స్వయంగా రంగంలోకి దిగిందే. ఏ ఒక్కరినీ రెచ్చగొట్టే ప్రసంగాలు, వ్యాఖ్యలు చేయడం నేరమని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు గడ్డి పెట్టింది. శిక్షలూ వేసింది. ఎన్నికలవేళ అటువంటివి కాకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి చెబుతోంది. బహిరంగసభల్లో మతాలను రెచ్చగొట్టే విధంగా విద్వేష ప్రసంగాలు చేస్తున్న ప్రధాని మోడీపై సుప్రీం కోర్టు సూమోటోగా పరిగణించి కోర్టు ధిక్కారం కింద కఠిన చర్యలు తీసుకోవాలి. ఐ.సి. కూడా చర్యలు తీసుకోవాలి. అప్పుడే న్యాయం, చట్టం, వ్యవస్థలు స్వేచ్ఛగా తమ పని తాము చేసుకుపోతాయన్న విశ్వాసం కలిగిస్తుంది. ఎంతటి వారైనా కోర్టులు, చట్టం, వ్యవస్థల ముందు సమానమేనన్న రాజ్యాంగ నిర్ణయం ఆచరణలో నిలువనుంది.

## బలహీనవర్గాల ప్రతినిధి కాసాని

హైదరాబాద్,బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్‌కు మంచి సీట్లు రావాలన్నారు. బీఆర్ఎస్‌కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటదని చెప్పుకొచ్చారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీరాముడు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఓడిపోయినా కూడా శ్రీరాముడికి ఏం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పదేండ్లలో తెలంగాణ ఏం చేశారంటే బీజేపోళ్లకు చెప్పడానికి ఏం లేదు. ఏమన్న అంటే జైశ్రీరాం తప్ప ఇంకోటి లేదు. తెలంగాణకు ఒక్క కాలేజీ, పాఠశాల ఇవ్వలేదు. గుడికి పైసలు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. శ్రీరాముడితో పంచాయితీ లేదు. రాముడు బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు. బీజేపీ ఓడిపోయిన తర్వాత కూడా శ్రీరాముడు మంచిగా ఉంటడు. ఏం ఫరక్ పడదు. మతం పేరుతో రాజకీయం చేయడం, ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఆడబిడ్డలు ఆలోచించి ఓటేయాలి. 2014లో మోదీ ప్రధాని అయినప్పుడు సిలిండర్ ధర తక్కువగా ఉండే. ఇప్పుడు పెంచిండు. మోదీ దేవుడు అని బండి సంజయ్ అంటుండు. మోదీ ఎవరికి దేవుడు..? పెట్రోల్ ధరల పెంచినందుకా..? సరుకు రవాణా ఛార్జీలు పెంచి నిత్యవసరాలు పెంచి బతుకులు ఆగం చేసినందుకు దేవుడా..? జై శ్రీరాం అంటే మనందరం మొక్కుదాం.. తెలంగాణకు నయా పైసా పని చేయని బీజేపీని మాత్రం ఓట్లతోనే తొక్కుదాం.. బుద్ది చెబుదాం అని కేటీఆర్ అన్నారు.కృష్ణా జలాల్లో మన వాటా తేల్చాలని పదేండ్ల నుంచి కేసీఆర్ అడిగితే ఇంతరకు స్పందన లేదు. వాటా తేల్చలేదు. నీటి చుక్క పంచలేదు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వండి అంటే అది లేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే. ఈటల, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు. కిషన్ రెడ్డిని పోటీ చేసేందుకే భయపడేలా చేసిందే బీఆర్ఎస్ అన్న విషయం గుర్తుంచుకోవాలె. రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. ఈ నియోజకవర్గంలో చేవెళ్ల మూడో స్థానానికి పరిమితం అవుతుంది అని కేటీఆర్ తెలిపారు.

## ఓటమి భయంతోనే విద్వేష ప్రసంగాలు

న్యూఢిల్లీ, జాతి సంపదపై ప్రధాని మొదటి హక్కు ముస్లింలదే అని మాజీ మన్మోహన్ సింగ్ చెప్పారు. అర్బన్ నక్సలిజం మనస్తత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన తల్లులు, చెల్లెళ్ల మంగళ సూత్రాలను కూడా వదలరు. దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి (ముస్లింలకు) పంచుతారు. ఇది మీకు సమ్మతమేనా? – ఆదివారం రాజస్థాన్‌లోని జాలౌర్ ఎన్నికల ప్రచారంలో మోదీ అధికారంలోకి వచ్చాక ప్రజల వద్ద ఉన్న బంగారం సహా సంపదనంతా సర్వే చేసి అందరికీ సమంగా పునఃపంపిణీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పింది. అంటే మన అక్కా–చెల్లెళ్లు, తల్లుల మంగళ సూత్రాలను దోచుకోవడానికి వాళ్లు చట్టాలను కూడా మార్చేస్తారు. ఎవరికైనా రెండు ఇండ్లు ఉంటే, ఒక ఇంటిని లాగేసుకొంటారు. ఎన్నో దేశాలను నాశనం చేసిన ఈ విధానాలు మనకు కావాలా? – యూపీలోని అలీగఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

'హ్యాట్రిక్ విజయాన్ని సాధించబోతున్నాం' అంటూ పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ లోలోపల భయపడుతున్నారా?' Facebookలో ఓ నెటిజన్ ప్రశ్న. పదేండ్ల తమ పాలనకు రెఫరెండంగా మారిన ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి తప్పకుండా బుద్ధి చెప్తారని మోదీకి ముందే తెలుసా? అందుకే, ప్రచార సభల్లో ప్రధానమైన తర్వాత కూడా మరిచిపోయి విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేస్తున్నారా?' ఎక్స్‌లో మరో వ్యక్తి పోస్ట్. సోషల్‌మీడియాలో ఏ వేదికను తెరిచినా ఇవే కామెంట్లు, పోస్టులు కనిపిస్తున్నాయి. దీనికి కారణం లేకపోలేదు. ఆదివారంనాడు రాజస్థాన్ జాలౌర్ ఎన్నికల సభలో, సోమవారం యూపీలోని అలీగఢ్ ఎన్నికల ప్రచారంలో మోదీ చేసిన విద్వేషపూరితమైన వ్యాఖ్యలను విశ్లేషిస్తే, బీజేపీ నేతలకు ఓటమి భయం పట్టుకున్నట్టు కనిపిస్తున్నదని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### చెప్పడానికి ఏమీ లేకనే!!

ఒకవైపు మండిపోతున్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు, మరోవైపు ఆకాశన్నంటిన నిత్యావసరాలు, ఇంకోవైపు తారాస్థాయికి చేరిన నిరుద్యోగం.. వెరసి పదేండ్ల బీజేపీ సర్కారు పాలనపై అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. నిరుద్యోగం, ధరల పెరుగుదలపై ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని లోక్‌నీతి–సీఎస్‌డీఎస్ ఇటీవల చేసిన సర్వే తేల్చి చెప్పింది. నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందని ఈ సర్వేలో పేదమౌతున్నట్లు 62 శాతం మంది ఉన్నారు. సరిగ్గా ఎన్నికల ముందే బయటపడ్డ ఎన్నికల బాండ్ల వివాదం బీజేపీకి పెద్ద షాక్‌నిచ్చింది. ఇక, ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ దాడులు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌లో ప్రముఖుల అరెస్టులు, వీరితోపాటు గతంలో మణిపూర్‌లో చెలరేగిన హింస, మైనారిటీలపై కొనసాగుతున్న దాడులు, సాగుచట్టాలకు సంబంధించి రైతన్నల నిరసనలు, రైతన్నల నిరసనలు, ప్రాణత్యాగాలు, పెద్దనోట్ల రద్దు వంటి విషయాలు.. అధికార బీజేపీ ప్రభుత్వంపై సామాన్యుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. వెరసి గడిచిన పదేండ్లలో చెప్పుకొందామంటే గొప్ప పనులంటూ ఏమీ లేకపోవడంతోనే ప్రధాని మోదీ మతాల పేరుతో విద్వేష వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# పవన్ కల్యాణ్ సంపాదన 114 కోట్లు.. అప్పులు 64 కోట్లు..



పిఠాపురం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో తన ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు వెల్లడించారు. ఐదేళ్లలో ఆయన సంపాదన రూ. 114,76,78,300. ఇందుకు ఆదాయపన్ను రూపంలో రూ. 47,07,32,875, జీఎస్టీ కింద రూ. 26,84,70,000 చెల్లించినట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పవన్ అప్పులు రూ. 64,26,84,453గా ప్రకటించారు. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు రూ. 17,56,84,453, వ్యక్తుల నుంచి తీసుకున్నవి రూ. 46.70 కోట్లు అని వివరించారు.

విరాళాలు రూ. 20కోట్లు పైనే..

వివిధ సంస్థలు, జనసేన పార్టీ నిర్వహించిన సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల కోసం రూ. 17,15,00,000 విరాళం అందించినట్టు తెలిపారు. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, జనసేన క్రియాశీలక కార్యకర్తల ప్రమాద బీమా లాంటి కార్యక్రమాల కోసం వేర్వేరు సందర్భాల్లో విరాళాలు అందజేసినట్టు వివరించారు. వివిధ సంస్థలకు రూ. 3,32,11,717ల విరాళాలు అందచేశారు. కేంద్రీయ సైనిక్ బోర్డుకు రూ. కోటి, ఏపీ సీఎం సహాయ నిధికి రూ. 50లక్షలు, తెలంగాణ సీఎం సహాయ నిధికి రూ. 50లక్షలు, శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌కు రూ. రూ. 30,11,717, పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్‌కు రూ. 2 లక్షలు విరాళం ఇచ్చినట్టు పేర్కొన్నారు.

వదిన నుంచి రెండు కోట్ల అప్పు

వ్యక్తి గత రుణాల కింద మొత్తం 15 మందితో నగదు తీసుకున్నారు. వారిలో పవన్ వదిన, చిరంజీవి భార్య కొణిదెల సురేఖ సైతం ఉండటం విశేషం. ఆమె దగ్గర రూ. 2 కోట్లు వ్యక్తి గత రుణం కింద పుచ్చుకున్నట్లు ఆఫిడవిట్లో పొందు పర్చారు. అంతే కాకుండా విజయలక్ష్మి వీఆర్- రూ. 8,00,00,000, హారిక అండ్ హాసిని క్రియేషన్స్ -రూ. 6,35,00,000, లీడ్ ఐటీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్- రూ. 6,00,00,000, ఎంవీఆర్ఎస్ ప్రసాద్- రూ. 3,50,00,000, యుర్నేని నవీన్- రూ. 5,50,00,000, ప్రవీణ్ కుమార్- రూ. 3,00,00,000, మైత్రీ మూవీ మేకర్స్- రూ. 3,00,00,000, శ్రీ యశ్వంత్ ఫైనాన్షియర్స్- రూ. 3,00,00,000, రాహుల్ కుందవరం- రూ. 2,80,00,000, ఎంవీఆర్ఎస్ ప్రసాద్ హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ- రూ. 2,00,00,000, కొణిదెల సురేఖ- రూ. 2,00,00,000, కోటింరెడ్డి సాహిత్యరెడ్డి- రూ. 50,00,000, లింగారెడ్డి లలిత- రూ. 50,00,000, దయాకర్- రూ. 45,00,000, డీవీవీ ఎంటర్‌ప్రైజెస్- రూ. 10,00,000ల ద్వారా వ్యక్తిగత రుణాలు పొందినట్లు జాబితాలో ఉంది.

# ఏపీలో పొత్తు ధర్మాన్ని పాటించని బీజేపీ!



అమరావతి,ఆంధ్రప్రదేశ్ విభజన విషయంలో తిలాపాపం తల పిడికెడు అన్నట్టు కాంగ్రెస్ పార్టీ పాపం ఎంత వుందో, బీజేపీ పాపం కూడా అంతే వుంది. కాంగ్రెస్ పార్టీ అడ్డదిడ్డంగా, అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని ముక్కలు చేస్తే, బీజేపీకి మద్దతు ఇచ్చింది. సరే, జరిగిందేదో జరిగిపోయింది, మీరు పార్లమెంటు సాక్షిగా చేసిన ప్రత్యేకహోదా హామీని అయినా నెరవేర్చండయ్యా బాబూ అని చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఎంత మొత్తుకున్నా బీజేపీ ప్రభుత్వం కరుణించలేదు. ఆ కారణంతోనే బీజేపీ, టీడీపీ మధ్య దూరం పెరిగింది. చివరికి స్నేహం ముగిసింది. మూడవసారి మోడీ ప్రభుత్వం రావాలన్న ధ్యేయంతో వున్న బీజేపీ ఈసారి అనేక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. ఏపీలో తెలుగుదేశం, జనసేనలతో పొత్తుకు స్నేహహస్తం చాచింది. మొత్తానికి పొత్తు కుదిరింది. మూడు పార్టీలతో కూటమి ఏర్పడింది. బీజేపీ తన స్థాయికి మించిన స్థానాలను పొందింది. బీజేపీతో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ తెలుగుదేశం పార్టీ తనకు పట్టున్న అనేక స్థానాలను బీజేపీకి అప్పగించింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా, అనేక రాజకీయ అంశాల పరంగా టీడీపీ, జనసేన పాటిస్తున్న పొత్తు ధర్మాన్ని బీజేపీ పాటించడం లేదన్న అభిప్రాయాన్ని రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం, జనసేనతో బీజేపీ పొత్తు కుదుర్చుకున్నప్పటికీ, కూటమిది పై చేయి అయితే, వైసీపీది పై చేయి అయితే వైసీపీతో ప్రయాణం చేస్తే ఓ పనైపోతుంది బాబూ అన్న ధోరణిలోనే బీజేపీ వుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కూటమితో వున్నప్పటికీ బీజేపీకీ, వైసీపీకి లోపాయకారీగా 'ఏదో' వుందన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. 400 వందల సీట్లతో విజయం సాధించాలని కలలు కంటున్న బీజేపీకి, ఈసారి అధికారం దక్కుతుందా లేదా అనే భయం కూడా వుంది. అందుకే అవకాశం వున్న ఏ పార్టీనీ దూరం చేసుకునే ఉద్దేశంలో లేదు. అందుకే ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు అన్నట్టుగా టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుని, వైసీపీతో సీక్రెట్ స్నేహం నడుపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే, జగన్‌కి గాయం అయిందన్న వార్త ఇలా బయటకి వచ్చిందో లేదో, ఎక్కడో ఢిల్లీలో వున్న ప్రధాని మోదీ తల్లడిల్లిపోయి తన రియాక్షన్‌ని ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఇలాంటి నాటకాలు ఆడటంలో జగన్ సిద్దహస్తుడని ఆల్రెడీ గత ఎన్నికల సందర్భంగా ప్రూవ్ అయింది. అలాంటి సంఘటనే మరోసారి జరిగినప్పుడు ఆచితూచి స్పందించాల్సిన బాధ్యత ప్రధాని స్థాయిలో వున్న వ్యక్తికి వుండాలి కాదా. అలాంటిదేమీ పాటించకుండా జగన్ మీద ప్రేమ కురిపించారు. ఈ విషయంలో కొందరు బీజేపీ నాయకులు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంలో వివరణ ఇస్తున్నారు. జగన్ మీద నిజంగానే హత్యాయత్నం జరిగిన ప్రధానమంత్రి భావించారని, అందుకే అంత స్పీడుగా స్పందించారని, ఆ తర్వాత ఇదంతా ఒక డ్రామా అని అర్థం చేసుకుని లైట్ తీసుకున్నారని చెబుతున్నారు. ఇదే నిజమైతే, జగన్ ఆడిన డ్రామాని తెలుగుదేశం, జనసేన పార్టీలు నాన్ స్టాప్‌గా విమర్శిస్తూ వస్తున్నాయి. బీజేపీ నుంచి అలాంటి విమర్శలేవీ లేవు. జగన్ ఆడింది డ్రామా అని తెలుసా, ఇది డ్రామా అని ఒక్క బీజేపీ నాయకుడి నోటి నుంచి రాలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కూటమిలో వున్న మూడు పార్టీలు ఒకే మాట మీద వుండటం అనేది పొత్తు ధర్మం. కానీ బీజేపీ ఆ ధర్మాన్ని విస్మరించింది. 'ధర్మం' గురించి పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ పొత్తు ధర్మాన్ని ఎందుకు విస్మరిస్తోందో!

# బీజేపీ ఈసారి నార్త్ ఇండియాలో యాభై సీట్లు పోగొట్టుకుంటుందా..!?

న్యూఢిల్లీ,బీజేపీకి పైకి బింకంగా తమకు ఎక్కువ సీట్లు వస్తాయని చెబుతోంది. కానీ రియాలిటీ చూస్తే అలాంటి వాతావరణం ఉందా అన్న చర్చ సాగుతోంది. మరీ ముఖ్యంగా చూస్తే బీజేపీ బలం అంతా ఉత్తరాదిలోనే ఉంది. బీజేపీ ఇప్పటికి అనేక సార్లు గెలిచి అధికారంలోకి వచ్చినా దానికి కారణం ఉత్తరాది రాష్ట్రాలే అని చెప్పాల్సి ఉంటుంది. ఉత్తరాదిలో ఏకంగా మొత్తం 542 ఎంపీ సీట్లలో సగానికి పైగా ఉన్నాయి. దాంతో బీజేపీకి ఎపుడు విజయం ఉత్తరాది నుంచే దక్కుతోంది. బీజేపీ జనసంఘ్ గా ఉన్న కాలం నుంచి ఉత్తరాది రాష్ట్రాలలోనే బలం ఉంది. ఇక బీజేపీ దక్షిణాదిలో ఎన్నడూ పెద్దగా విస్తరించింది లేదు. ఆ ప్రయత్నం పార్టీ ఎపుడు చేసినా కూడా పెద్దగా ఫలితాలను ఇవ్వడం లేదు. మరో వైపు చూస్తే ఈసారి బీజేపీ భారీ టార్గెట్ పెట్టుకుంది. దాని వెనక బీజేపీ ధీమా కంటే వ్యూహాలే ఉన్నాయని అంటున్నారు. ఎందుకంటే ఇప్పటికి రెండు ఎన్నికల్లో బీజేపీ కొమ్ము కాసిన ఉత్తరాది రాష్ట్రాలు ఈసారి ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంటాయని అంటున్నారు. ఈ రాష్ట్రాలలో గతంలో వచ్చిన దాని కంటే సీట్లు తగ్గుతాయని అంటున్నారు. దాంతో ఆ లోటుని భర్తీ చేసుకోవడానికి బీజేపీ వేసిన కొత్త ఎత్తులలో భాగమే నాలుగు వందలు ఎన్డీయేకు సీట్లు అన్న నినాదం అని అంటున్నారు. బీజేపీకి ఈసారి ఉత్తరాది రాష్ట్రాలలో ఏకంగా యాభై దాకా ఎంపీ సీట్లు తగ్గిపోతాయని అంటున్నారు. అంటే 2019లో బీజేపీ ఉత్తరాదిన గెలుచుకున్న 260కి పైగా సీట్లలో యాభై సీట్లు అన్న మాట. అంటే అపుడు 210 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీకి వస్తాయని అంటున్నారు. ఇది నిజంగా బీజేపీకి చాలా ఇబ్బంది పెట్టే అంశం అని అంటున్నారు. ఎందుకంటే మెజారిటీ కి మ్యాజిక్ ఫిగర్ 273 గా ఉంది. దానికి అరవై సీట్ల దూరంలో బీజేపీ నిలిచిపోతే ఆదుకోవాల్సింది కచ్చితంగా దక్షిణాది రాష్ట్రాలే. లేకపోతే బీజేపీ సొంతంగా మెజారిటీని సాధించి అధికారంలోకి రావడం అన్నది సాధ్యపడదు అని అంటున్నారు. ఇక గత ఎన్నికల్లో చూసుకుంటే రాజస్థాన్ లో మొత్తం పాతికకు పాతిక సీట్లు గెలుచుకున్న బీజేపీకి ఈసారి 10 సీట్లు కోత పడతాయని అంటున్నారు. అలాగే బీహార్ లో మొత్తం 40 ఎంపీ సీట్లు ఉంటే 38 దాకా 2019లో గెలుచుకుంది. ఈసారి అలా కుదరదు అంటున్నారు. ఎందుకంటే అక్కడ ఆర్జేడీ కాంగ్రెస్ కమ్యూనిస్టులు పుంజుకున్నాయి. దాంతో పది సీట్లు నష్టపోతుందని లెక్క వేస్తున్నారు. అదే విధంగా చూస్తే కనుక గుజరాత్ మొత్తం 26 ఎంపీ సీట్లనూ స్వీప్ చేసి పారేసింది 2019లో బీజేపీ. ఈసారి కనీసంగా రెండు ఎంపీ సీట్లు అయినా బీజేపీ నష్టపోతుందని అంటున్నారు.



అలాగే హర్యానాలో నాలుగు సీట్లు బీజేపీ ఓడిపోతుందని చెబుతున్నారు. ఢిల్లీలో ఏడు ఎంపీ సీట్లు ఉంటే అందులో ఏడింటికి ఏడూ 2019లో బీజేపీ ఖాతాలో పడ్డాయి. కానీ ఈసారి చూస్తే కనుక బీజేపీకి అయిదు దాకా వస్తాయని అంటున్నారు. అంటే రెండు ఎంపీ సీట్లు నష్టపోక తప్పదని వెల్లడి అవుతోందిట. కర్నాటకలో 28 ఎంపీ సీట్లు ఉంటే 2019లో ఏకంగా పాతిక దాకా బీజేపీ గెలుచుకుంది. ఈసారి పది ఎంపీ సీట్లు బీజేపీ నష్టపోతుందని అంచనాలు ఉనాయి అంటున్నారు. కర్నాటలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. దాంతో కాంగ్రెస్ కూడా గట్టిగా పోరాడుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీకి ఏకపక్ష విజయాలు అయితే దక్కేది ఉండదని అంటున్నారు. ఇక ఉత్తర భారతాన బీజేపీ ఇంతలా యాభైకి పైగా ఎంపీ సీట్లు నష్టపోవడానికి కారణాలు చూస్తే కనుక అక్కడ చాలా రాష్ట్రాలలో బలంగా ఉన్న రాజ్ పుట్ లు బీజేపీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అని అంటున్నారు. బీజేపీకి ఒకనాడు రాజ్ పుట్ లు బలంగా మద్దతు ఇస్తూ ఉండేవారు. ఈసారి వారు మనసు మార్చుకున్నారు అని అంటున్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను వారు వ్యతిరేకిస్తున్నారు అని అంటున్నారు. ఇక యూపీ బీహార్ వంటి పెద్ద స్టేట్స్ లో అత్యంత కీలకమైన భూమిక రాజకీయంగా పోషించే జాట్లు కూడా బీజేపీ పట్ల వ్యతిరేకంగా ఉన్నారు అని అంటున్నారు. ఈ సామాజిక వర్గం దన్నుతోనే గతంలో బీజేపీ రికార్డు స్థాయి విజయాలను సొంతం చేసుకుందని గుర్తు చేస్తున్నారు. మరి బీజేపీ కనుక యాభై ఎంపీ సీట్లు నష్టపోవడమే నిజం అయితే అధికారంలోకి రావడానికి మిత్రుల మీద ఆధారపడవలసి ఉంటుందని అంటున్నారు.

# బీజేపీ ఎంపీలు దిష్టిబొమ్మలు...



కరీంనగర్ : బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని%ౌ%తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సమ్మక్క బ్యారేజ్, అదనపు టీఎంసీ, సీతారామ ప్రాజెక్టు, వార్ధా బ్యారేజ్ లకు అనుమతులు ఇచ్చాకనే.. ఇచ్చంపల్లి ముచ్చట మాట్లాడాలని ఈ విషయంలో బీజేపీ ఎంపీలు దిష్టిబొమ్మలు లాగా ఉండొద్దని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గోదావరి..కృష్ణ రెండు నదులు నిరంతరం ప్రవహిస్తాయి. నదుల అనుసంధానం ద్వారా పూర్వపు కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మళ్లీ నీటి గోస తప్పదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి గోదావరి నది ఒక కల్పతరువని.. కేంద్రం ఎంఓయూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం ఏంటన్నారు. గోదావరిలో తెలంగాణ వాటా తేల్చాలి%ౌ% కోటి ఎకరాలకు సాగు సాగునీళ్లు, త్రాగునీళ్లు ఇక్కడి నుంచే పోతాయనిగోదావరి నది ప్రజలకు ఆధారమన్నారు. ఇచ్చంపల్లి దగ్గర పెద్ద డ్యాం కట్టి నీళ్లను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ నదుల అనుసంధానం ద్వారా పెద్ద అటవీ ప్రాంతం కనుమరుగు కావడంతో పాటు, వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణలో నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచి దీనిపై ఏం స్పందించడం లేదన్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు సర్వే 1985లో అప్పటి సీఎం ఎన్టీ రామారావు హయాంలో చేశారని పేర్కొన్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కార్యాలయం వరంగల్ లో ఉండేదని, అప్పుడు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయన్నారు. గంగా నది నుంచి మహానదికి ఇంత వరకు సర్వే లేదని, గోదావరి నుంచి కృష్ణ..కావేరి నదులకు అక్కడి నుంచి తమిళనాడుకు ఎలా తరలిస్తారని దుయ్యబట్టారు. నీటి పంపకాల విషయం తేల్చకుండా ఎలా అనుసంధానం చేస్తారని, గోదావరి బేసిన్ లోతెలంగాణ వాటా 968 టీఎంసీలు రావాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రైతాంగం ఏళ్ళ కాలంగా సాగునీళ్ల కోసం అనేక ఇబ్బందులు పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాకనే రైతుల బాధలు తొలిగిపోయాయని పేర్కొన్నారు. ఈ నీళ్లు వస్తేనే రైతులకు సాగునీళ్లు వస్తాయని, కరీంనగర్, వరంగల్ జిల్లాల రైతులకు గోదావరి నీళ్లు మాత్రమే దిక్కన్నారు. నదుల అనుసంధానంపై బండి సంజయ్ సమాధానం చెప్పాలని, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వమంటే ఇవ్వలేదన్నారు. కర్ణాటక, బుందేల్ ఖండ్ లలో ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇచ్చారని, బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఇప్పటి వరకు గోదావరి నీళ్లు వాడుకోవడం జరుగుతుందన్నారు. గోదావరి జలాలను తరలిస్తే బ్రతుకులు ఏమవుతాయని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టు లు కట్టారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నదుల అనుసంధానం నిలిపివేయాలని, గోదావరి నదిలో నీటి వాటాలు తేల్చాలన్నారు. రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈ లేఖలు రాసి ఆగం చేస్తోంది, 8-04-2024న కేంద్రం ఇతర రాష్ట్రాలకు లేఖలు రాసిందన్నారు. 47 టీఎంసీలతో సమ్మక్క బ్యారేజ్ కి క్లియరెన్స్, సీతారామ ప్రాజెక్టు, వార్ధా ప్రాజెక్టుల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నోటికి ఏదీ వస్తే అది అర్థరహితంగా మాట్లాడుతన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కట్టక పోవడంతో 50 టీఎంసీల నీళ్లు వృధాగా పోయాయి. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిన అంశంపై కేంద్ర ప్రభుత్వం అధికారులు చూసి వెళ్లి ఐదు నెలలు అయినా ఇప్పటి వరకు నివేదిక ఇవ్వలేదన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కోసం టెండర్లు పిలుస్తున్నామన్నారు. ఇన్ని రోజులు ఏమైందన్నారు. ఎంపీ బండి సంజయ్ స్పందించాలి%ౌ%నదుల అనుసంధానం చేయడం కాదు. దేవుళ్ళ పేరు మీద బ్యారేజీలు, ప్రాజెక్టు లు కట్టినోల్లం మాకు చెప్పుతారా దేవుడి గురించిఎంపీ బండి సంజయ్%ౌ% ధర్మం అని చెప్పడం ఏంటిధర్మం అంటే తన పని తాను చేయాలి%ౌ%తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల అనుమతుల కోసం ప్రాజెక్టుల అనుమతుల కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు పొన్నం అనీల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి పేరు చెప్పి కాంగ్రెస్‌ను చీల్చడమే బీఆర్ఎస్ ప్లాన్?



హైదరాబాద్,చేజారిన అధికారం.. గల్లంతైన ఆశలు.. పుంజుకోవడానికి పోరాటం.. ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ పరిస్థితి ఇది. తెలంగాణ ఏర్పడ్డాక వరుసగా రెండు ఎన్నికల్లో గెలిచిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉనికిని కాపాడుకోవడం కోసం పోరాటం చేసే పరిస్థితుల్లో ఉంది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఢీలా పడ్డ పార్టీకి ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలకు ముందు తమ నాయకులు కాంగ్రెస్లోకి వెళ్తుండటం మరింత షాక్ కలిగిస్తోంది. దీంతో ఏం చేయాలో తోచని స్థితిలో బీఆర్ఎస్ నేతలు కొత్త ప్రచారానికి తెరలేపారనే చెప్పాలి. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేరు చెప్పి తెలంగాణ కాంగ్రెస్‌లో చీలిక కోసం ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ సభలో మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్‌లో తనతో పాటు సీఎం అయ్యే అర్హత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి సోదరులకు ఉన్న పట్టు, వెంకట్‌రెడ్డి సీనియర్ నాయకుడు కావడంతో రేవంత్ అలా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అప్పుడు రేవంత్ పక్కనే వెంకట్‌రెడ్డి ఉన్నారు. ఆ సభ ముగిసింది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులు కూడా రేవంత్ వ్యాఖ్యలపై ఎలాంటి అభ్యంతరాలు లేవనెత్తలేదు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం దీనిపై నెగెటివ్ ప్రచారం మొదలెట్టారనే టాక్ ఉంది. అంటే కాంగ్రెస్‌లో వెంకట్‌రెడ్డిని మించిన నాయకులు లేరా అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జనారెడ్డి తదితర సీనియర్ నాయకులను కాదని సీఎం అయ్యే అర్హత వెంకట్‌రెడ్డికి ఉందని ఎలా చెబుతారని అంటున్నారు. దీని ద్వారా మిగతా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి పార్టీలో మరోసారి అంతర్గత విభేదాలు సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. కానీ ఇది ఒకప్పటి కాంగ్రెస్ కాదు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియర్లు ఎవరి పని వాళ్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం అందరూ కలిసి లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో పార్టీకి మెజారిటీ స్థానాలు దక్కేలా చేసేందుకు కష్టపడుతున్నారు. అందుకే బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## తెలంగాణలో తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,తెలంగాణలో రాగల రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, బుధవారం నుంచి వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది.

# రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

హైదరాబాద్: సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాద్యత అంటూ ప్రజలకు హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికే మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com